13-09-2020 "అవ్యక్తబాప్‌దాదా" ఓంశాంతి రివైజ్: 22-03-1986 మధువనము

# " సుఖము, శాంతి, సంతోషాలకు ఆధారము - పవిత్రత "

ఈ రోజు బాప్‌దాదా నలువైపులా ఉన్న తన సర్వ పవిత్రమైన మరియు సంతోషకరమైన పిల్లలను చూస్తున్నారు. ఇంత పెద్ద సంఘటిత రూపంలో, పవిత్రత మరియు సంతోషమనే రెండు విశేషతలు కలిగిన ఇలాంటివారు, ఈ పూర్తి డ్రామాలో ఇంత పెద్ద సభ మరియు ఇంత పెద్ద సంఖ్యంలో మరెవ్వరూ ఉండనే ఉండరు. ఈ రోజుల్లో ఎవరికైనా భలే హైనెస్ లేక హోలీనెస్(ఉన్నతమైన, పవిత్రమైన) అనే టైటిల్స్ ఇస్తారు కూడా కాని ప్రత్యక్ష ప్రమాణ రూపంలో చూసినట్లైతే వారిలో ఆ పవిత్రత, మహానత కనిపించదు. ఇంత మహోన్నతమైన పవిత్ర ఆత్మల సంఘటన ఎక్కడ ఉండగలదని బాప్‌దాదా చూస్తున్నారు. ప్రతి పుత్రుని ఆంతరికంలో - కేవలం కర్మలోనే కాదు మనసు, మాట, కర్మ మూడింటిలో పవిత్రంగా అవ్వనే అవ్వాలనే దృఢ సంకల్పముంది. కనుక ఈ విధంగా పవిత్రంగా అవ్వాలనే శ్రేష్ఠమైన దృఢ సంకల్పము మరెక్కడా ఉండనే ఉండదు. అవినాశిగానూ ఉండదు, సహజంగానూ ఉండదు. అయితే మీరందరు పవిత్రతను ధారణ చేయడం ఎంత సహజంగా భావిస్తారు ఎందుకంటే బాప్‌దాదా ద్వారా జ్ఞానము లభించింది అంతేకాక జ్ఞాన శక్తి ద్వారా ఆత్మనైన నా అనాది మరియు ఆది స్వరూపమే పవిత్రమైనదని తెలుసుకున్నారు. ఎప్పుడైతే ఆది, అనాది స్వరూప స్మృతి కలిగిందో, ఆ స్మృతి సమర్థంగా చేసి సహజంగా అనుభవం చేయిస్తోంది. మా వాస్తవిక స్వరూపము పవిత్రమైనదని తెలుసుకున్నారు. ఈ సాంగత్య దోష స్వరూపము అపవిత్రమైనది. కనుక వాస్తవిక స్వరూపాన్ని మీదిగా చేసుకోవడం సులభమైపోయింది కదా.

స్వ ధర్మము, స్వ దేశము, స్వంత తండ్రి, స్వ స్వరూపము, స్వ కర్మ అన్నిటి జ్ఞానము లభించింది. కనుక జ్ఞాన శక్తి ద్వారా కష్టము, అతిసులభంగా అయిపోయింది. ఏ విషయాన్నైతే ఈ రోజుల్లోని మహాన్ ఆత్మలుగా పిలువబడేవారు కూడా అసంభవమని భావిస్తారో, అసహజమని భావిస్తారో, ఆ అసంభవమైన విషయాన్ని పవిత్ర ఆత్మలైన మీరు ఎంతో సులభమని అనుభవం చేశారు. పవిత్రతను తమదిగా చేసుకోవడం సులభమా లేక కష్టమా? పవిత్రత మా స్వ స్వరూపమని పూర్తి విశ్వం ఎదురుగా ఛాలెంజ్ చేసి చెప్పగలరు. పవిత్రత శక్తి కారణంగా, ఎక్కడైతే పవిత్రత ఉంటుందో అక్కడ సుఖము, శాంతి స్వతహాగానే ఉంటాయి. పవిత్రత పునాది అయింది. పవిత్రతను తల్లి అని అంటారు. సుఖము, శాంతి ఆ తల్లికి పిల్లలు. కనుక ఎక్కడ పవిత్రత ఉంటుందో అక్కడ సుఖము, శాంతి స్వతహాగానే ఉంటాయి కనుక సంతోషంగా కూడా ఉన్నారు. ఎప్పుడూ ఉదాసీనంగా అవ్వజాలరు. సదా సంతోషంగా ఉండేవారు. ఎక్కడ పవిత్రత ఉంటుందో అక్కడ సంతోషము కూడా తప్పకుండా ఉంటుంది. పవిత్ర ఆత్మల గుర్తు - సదా సంతోషంగా ఉంటారు. కనుక ఎంతమంది నిశ్చయబుద్ధి, పావన ఆత్మలు కూర్చుని ఉన్నారని బాప్‌దాదా చూస్తున్నారు. ప్రపంచంలోని వారు సుఖ - శాంతుల వెనుక పరుగులు పెడ్తున్నారు. కాని సుఖ-శాంతుల పునాదియే పవిత్రత. ఆ పునాది గురించి తెలియదు కనుక పవిత్రతా పునాది దృఢంగా లేనందున అల్పకాలానికి సుఖ-శాంతుల ప్రాప్తి జరిగినా ఇప్పుడిప్పుడే ఉంటుంది, ఇప్పుడిప్పుడే ఉండదు. పవిత్రత లేకుండా సదాకాలానికి సుఖ-శాంతుల ప్రాప్తి జరగడం అసంభవం. మీరు పునాదిని మీదిగా చేసుకున్నారు కనుక సుఖ-శాంతుల కొరకు పరుగులు పెట్టాల్సిన అవసరం లేదు. సుఖ-శాంతులు, పవిత్ర ఆత్మల వద్దకు స్వయం స్వతహాగానే వస్తాయి. ఉదాహరణానికి

పిల్లలు తల్లి వద్దకు స్వతహాగానే వెళ్తారు కదా. ఎంతగా వేరు చేసినా మళ్ళీ తల్లి వద్దకు తప్పకుండా చేరుకుంటారు. కనుక సుఖ-శాంతులకు తల్లి పవిత్రత. ఎక్కడ పవిత్రత ఉంటుందో అక్కడకు సుఖము, శాంతి, సంతోషము స్వతహాగానే వస్తాయి. కనుక ఇప్పుడు ఎలా ఉన్నారు? బేగమ్‌పూర్ కే బాద్‌షాహ్‌గా (దు:ఖము లేని పురానికి చక్రవర్తులుగా) ఉన్నారు. ఈ పాత ప్రపంచానికి చక్రవర్తులుగా కాదు, దు:ఖము లేని పురానికి చక్రవర్తులుగా ఉన్నారు. ఈ బ్రాహ్మణ పరివారము బేగమ్‌పూర్ అనగా సుఖ ప్రపంచము. కనుక ఈ సుఖ ప్రపంచానికి, దు:ఖము లేని పురానికి చక్రవర్తులుగా ఉన్నారు. అత్యంత పవిత్రమైన వారు(హిస్ హోలీనెస్) కూడా కదా. కిరీటము కూడా ఉంది, సింహాసనము కూడా ఉంది. ఇంకేం తక్కువుంది. ఎంత గొప్ప కిరీటముంది! ప్రకాశ కిరీటము పవిత్రతకు గుర్తు, అంతేకాక బాప్‌దాదా హృదయ సింహాసనాధికారులుగా కూడా ఉన్నారు. కనుక బేగమ్‌పూర్ చక్రవర్తుల కిరీటము కూడా అతీతమైనది, వారి సింహాసనము కూడా అతీతమైనది. చక్రవర్తి పదవి కూడా భిన్నమైనదే, చక్రవర్తులు కూడా భిన్నమైనవారే.

ఈ రోజుల్లో మనుష్యాత్మలు ఇంతగా పరుగులు పెడ్తుండడం చూసి బాప్‌దాదాకు కూడా పిల్లల పై జాలి కలుగుతుంది. ఎంతగా ప్రయత్నిస్తూ ఉంటారు. ప్రయత్నించడం అనగా పరుగులు పెట్టడం. శ్రమ కూడా ఎక్కువగా చేస్తారు కాని ప్రాప్తి ఏముంది? సుఖము ఉన్నా ఆ సుఖము జతలో ఏదో ఒక దు:ఖము కూడా కలిసే ఉంటుంది. వేరే ఏదీ లేకపోయినా అల్పకాల సుఖము జతలో చింత మరియు భయము ఈ రెండు అయితే ఉండనే ఉన్నాయి. కనుక ఎక్కడ చింత ఉంటుందో అక్కడ విశ్రాంతి ఉండజాలదు. ఎక్కడ భయముంటుందో అక్కడ శాంతి ఉండజాలదు. కనుక సుఖముతో పాటు ఈ దు:ఖము, అశాంతులు వచ్చేందుకు కారణాలైతే ఉండనే ఉన్నాయి కానీ మీ అందరికి దు:ఖానికి కారణాలు, వాటి నివారణలు లభించాయి. ఇప్పుడు మీరు సమస్యలను సమాధానపరచే సమాధాన స్వరూపులుగా అయ్యారు. సమస్యలు మీ కొరకు ఆడుకునే ఆటబొమ్మలుగా అయి వస్తాయి. ఆడుకునేందుకు వస్తాయి అంతేకాని భయపెట్టేందుకు కాదు. భయపడే వారైతే కాదు కదా. ఎక్కడైతే సర్వశక్తుల ఖజానా జన్మ సిద్ధ అధికారంగా అయిందో అక్కడ ఇంకేం తక్కువుంది, భర్‌పూర్‌గా (నిండుగా) ఉన్నారు కదా. మాస్టర్ సర్వశక్తివంతుల ఎదుట సమస్య పెద్దదేమీ కాదు. ఏనుగు పాదం క్రింద ఒకవేళ చీమ వస్తే అది కనిపిస్తుందా? కనుక ఈ సమస్యలు కూడా మహారథులైన మీ ముందు చీమల వంటివి. ఆట అని భావిస్తే సంతోషముంటుంది. ఎంత పెద్ద విషయమైనా చిన్నదిగా అయిపోతుంది. ఉదాహరణానికి ఈ రోజుల్లో పిల్లలతో ఏ ఆట ఆడిస్తారు, బుద్ధి యొక్క ఆట. పిల్లలను ఊరకే లెక్కలు చెయ్యమంటే విసిగిపోతారు కానీ ఆట వలె ఆడిస్తే లెక్కలు ఖుషీ ఖుషీగా చేస్తారు. కనుక మీ అందరి కొరకు కూడా సమస్య చీమ వంటిది కదా. ఎక్కడైతే పవిత్రత, సుఖ-శాంతుల శక్తి ఉందో అక్కడ స్వప్నంలో కూడా దు:ఖము, అశాంతుల అలలు రాజాలవు. శక్తిశాలి ఆత్మల ఎదురుగా వచ్చేందుకు ఈ దు:ఖము, అశాంతులకు ధైర్యమే ఉండదు. పవిత్ర ఆత్మలు సదా హర్షితంగా ఉండే ఆత్మలని సదా గుర్తుంచుకోండి. అనేక ప్రకారాల చిక్కుల నుండి, భ్రమించడం నుండి, దు:ఖము, అశాంతుల వల నుండి బయటికి వచ్చారు. ఎందుకంటే కేవలం ఒక్క దు:ఖమే రాదు, ఒక్క దు:ఖము వచ్చినా అది దాని వంశావళి జతలో వస్తుంది, కనుక ఆ వల నుండి బయటికి వచ్చారు. స్వయాన్ని ఇలాంటి భాగ్యశాలురుగా భావిస్తున్నారు కదా.

ఈ రోజు ఆస్ట్రేలియా వారు కూర్చుని ఉన్నారు. బాప్‌దాదా సదా ఆస్ట్రేలియా వారి తపస్సు మరియు మహాదాని గుణాన్ని(విశేషతను) వర్ణన చేస్తారు. సేవా లగ్నంతో కూడిన తపస్సు అనేకమంది ఆత్మలకు మరియు తపస్వీ ఆత్మలైన మీకు ఫలాన్ని ఇస్తోంది. ధరణి అనుసారంగా విధి మరియు వృద్ధి రెండిటిని చూచి బాప్‌దాదాకు అదనపు సంతోషముంది. ఆస్ట్రేలియా అయితే అసాధారణంగానే ఉంది. సేవ కొరకు త్యాగ భావన అందరిలో చాలా త్వరగా వస్తుంది అందుకే ఇన్ని సెంటర్లు తెరిచారు. ఎలాగైతే మనకు భాగ్యము లభించిందో అలా ఇతరుల భాగ్యాన్ని కూడా తయారుచేయాలి. దృఢ సంకల్పము చేయడమే తపస్సు. కనుక త్యాగము, తపస్సుల విధి ద్వారా వృద్ధిని ప్రాప్తి చేసుకుంటున్నారు. సేవా భావము అనేకమైన హద్దు భావనలను సమాప్తం చేస్తుంది. ఈ త్యాగము, తపస్సులే సఫలతకు ఆధారమయ్యాయి, అర్థమయిందా. సంఘటనా శక్తి ఉంది. ఒకరు చెప్తే మరొకరు చేస్తారు. ఒకరు చెప్తే రెండవ వారు ఇది జరగనే జరగదు అని అనరు. అలా ఉంటే సంఘటన తెగిపోతుంది. ఒకరు చెప్పినప్పుడు, రెండవవారు ఉత్సాహంతో సహయోగిగా అయి ప్రాక్టికల్‌లోకి తీసుకు రావడమే సంఘటనా శక్తి. పాండవుల సంఘటన కూడా ఉంది, ఎప్పుడూ నీవు, నేను అనేది వద్దు. కేవలం బాబా, బాబా అని అంటూ ఉంటే అన్ని విషయాలు సమాప్తమైపోతాయి. 'నీవు, నేను, నాది, నీది' అనేవి వచ్చినప్పుడే ఘర్షణ జరుగుతుంది. తండ్రిని ఎదురుగా ఉంచుకుంటే ఏ సమస్యా రాజాలదు. అప్పుడు సదా నిర్విఘ్న ఆత్మలు తీవ్రపురుషార్థము ద్వారా ఎగిరేకళను అనుభవం చేస్తారు. చాలాకాలము నిర్విఘ్న స్థితి ఉంటే, స్థితి దృఢంగా ఉంటుంది. ఎవరైతే మాటిమాటికి విఘ్నాలకు వశమవుతారో వారి పునాది పచ్చిగా ఉంటుంది, ఎవరైతే చాలాకాలము నిర్విఘ్న ఆత్మలుగా ఉంటారో వారి పునాది పక్కాగా ఉన్నందున స్వయం కూడా శక్తిశాలిగా ఉంటారు, ఇతరులను కూడా శక్తిశాలిగా చేస్తారు. ఏదైనా విరిగిపోయిన వస్తువును అతికిస్తే అది బలహీనంగా అవుతుంది. చాలాకాలపు శక్తిశాలి ఆత్మలు, నిర్విఘ్న ఆత్మలు చివర్లో కూడా నిర్విఘ్నులుగా అయి పాస్ విత్ ఆనర్‌గా అవుతారు లేక ఫస్ట్ డివిజన్‌లోకి వస్తారు. కనుక చాలాకాలపు నిర్విఘ్న స్థితిని తప్పకుండా అనుభవం చేయాలనే లక్ష్యాన్ని ఉంచుకోండి. విఘ్నమైతే వచ్చింది కానీ తొలగిపోయింది కదా, ఏం పర్వాలేదు అని భావించకండి. మాటిమాటికి విఘ్నము రావడం, దానిని తొలగించడంలో సమయం వ్యర్థమవుతుంది, శక్తి కూడా వ్యర్థమవుతుంది. ఆ సమయము, శక్తిని సేవలో ఉపయోగిస్తే ఒకటికి పదమారెట్లు అవుతుంది. కనుక చాలాకాలపు నిర్విఘ్న ఆత్మలు విఘ్నవినాశకుల రూపంలో పూజింపబడ్తారు. విఘ్నవినాశకులనే టైటిల్ పూజ్య ఆత్మలది. నేను విఘ్నవినాశక పూజ్య ఆత్మను అనే స్మృతి ద్వారా సదా నిర్విఘ్నంగా అయి ఎగిరేకళ ద్వారా ఎగురుతూ వెళ్లండి, ఇంకా ముందుకు ఎగురుతూ వెళ్లండి. అర్థమయిందా. మీ విఘ్నాలనైతే వినాశనం చేశారు కాని ఇతరుల కొరకు విఘ్నవినాశకులుగా అవ్వాలి. చూడండి, మీకు నిమిత్త ఆత్మ కూడా ఎలాంటి వారు లభించారంటే వారు(నిర్మలా డాక్టరు) ప్రారంభం నుండి ఎలాంటి విఘ్నంలోకి రాలేదు. సదా భిన్నంగా మరియు ప్రియంగా ఉన్నారు. కొంచెం కఠినంగా(స్ట్రిక్ట్‌గా) ఉంటారు. ఇది కూడా అవసరమే. ఒకవేళ అలాంటి కఠినమైన టీచరు లభించకుంటే ఇంత వృద్ధి చెందదు. కనుక ఇది కూడా అవసరమే. ఉదాహరణానికి జబ్బు తగ్గాలంటే చేదు మందు తప్పనిసరి కదా. డ్రామానుసారము నిమిత్తంగా ఉండే ఆత్మల సాంగత్యమైతే పడనే పడ్తుంది. ఎలాగైతే స్వయం వస్తూనే సేవకు నిమిత్తంగా అయిందో అలా ఆస్ట్రేలియాలో కూడా వస్తూనే సెంటరు తెరిచే సేవలో నిమగ్నమవుతారు. ఈ త్యాగ

భావన యొక్క వైబ్రేషన్ల వలన పూర్తి ఆస్ట్రేలియా మరియు ఏవైతే సంపర్కంలోని స్థానాలున్నాయో అక్కడ కూడా ఇదే రూపంతో వృద్ధి చెందుతోంది. త్యాగము, తపస్సు ఉన్న ఆత్మలే శ్రేష్ఠమైన ఆత్మలు. అత్మలందరు తీవ్ర పురుషార్థులే కాని పురుషార్థులుగా ఉంటున్నా విశేషతలు తమ ప్రభావాన్ని తప్పకుండా వేస్తాయి. సంపన్నంగా అయితే ఇప్పుడు అందరూ అవుతూ ఉన్నారు. సంపన్నంగా అయిపోయారు అనే సర్టిఫికెట్ ఎవ్వరికీ లభించలేదు. కాని సంపన్నతకు సమీపంగా చేరుకున్నారు. ఇందులో నంబరువారుగా ఉన్నారు. కొందరు చాలా సమీపంగా చేరుకున్నారు, కొందరు నంబరువారుగా ముందు, వెనుక ఉన్నారు. ఆస్ట్రేలియా వారు భాగ్యశాలురు. త్యాగమనే బీజము భాగ్యాన్ని ప్రాప్తి చేయిస్తూ ఉంది. శక్తి సేన కూడా బాప్‌దాదాకు అతిప్రియమైనది ఎందుకంటే ధైర్యము గల సైన్యము. ఎక్కడ ధైర్యముందో అక్కడ బాప్‌దాదా సహయోగము సదా జతలో ఉంటుంది. మీరు సదా సంతుష్టంగా ఉండేవారే కదా. సంతుష్టత సఫలతకు ఆధారము. మీరందరు సంతుష్ట ఆత్మలు కనుక సఫలత మీ జన్మ సిద్ధ అధికారము. అర్థమయిందా. కనుక ఆస్ట్రేలియా వారు నియరెస్ట్ మరియు డియరెస్ట్ (అత్యంత సమీపంగా, అత్యంత ప్రియంగా ఉన్నారు).

అవ్యక్త మురళిల నుండి ఎన్నుకున్న మహావాక్యాలు (ప్రశ్న - జవాబులు)

**ప్రశ్న**:- శక్తి సేన యొక్క పేరు పూర్తి విశ్వంలో ఎప్పుడు ప్రసిద్ధమవుతుంది ?

**జవాబు**:- సంఘటిత రూపంలో ఏకరస స్థితి లేక ఒకే శుద్ధ సంకల్పములో స్థితమయ్యే అభ్యాసమున్నప్పుడు. సంఘటనలో ఏ ఒక్కరి సంకల్పము కూడా వేరుగా ఉండరాదు. అందరు ఒకే లగ్నంలో, ఒకే అశరీరిగా అయ్యే శుద్ధ సంకల్పంలో స్థితమయ్యే అభ్యాసులుగా అయినప్పుడు. పూర్తి విశ్వంలో శక్తి సేన పేరు ప్రసిద్ధమవుతుంది.

**ప్రశ్న**:- స్థూల(శారీరిక) సైనికులు యుద్ధ మైదానంలో ఏ ఆధారం పై విజయులుగా అవుతారు? మీ విజయ ఢంకా ఎప్పుడు మ్రోగుతుంది ?

**జవాబు**:-స్థూలమైన సైనికులు యుద్ధ మైదానంలోకి వెళ్లినప్పుడు ఒకే ఒక్క ఆర్డర్(ఆజ్ఞ) ద్వారా నలువైపులా తమ తుపాకులను పేల్చడం ప్రారంభిస్తారు. ఒకే సమయంలో, ఒక్క ఆర్డర్ ద్వారా నలువైపులా చుట్టుముడ్తారు, అప్పుడు విజయులుగా అవుతారు. అలా ఆత్మిక సేన కూడా ఎప్పుడైతే సంఘటిత రూపంలో ఒకే సూచన ద్వారా, ఒక్క సెకండులో అందరు ఏకరస స్థితిలో స్థితమవుతారో అప్పుడే విజయ ఢంకా మ్రోగుతుంది.

**ప్రశ్న**:- తండ్రి ఇచ్చే ఏ ఆజ్ఞను ప్రాక్టికల్‌లోకి తీసుకొచ్చేందుకు ఎవర్‌రెడీగా అయితే ఈ కలియుగమనే పర్వతము పైకి లేస్తుంది(సమాప్తమవుతుంది) ?

**జవాబు** :- తండ్రి - ఒక్క సెకండులో అందరు ఏకరస స్థితిలో స్థితమవ్వండి అనే ఆర్డరును(ఆజ్ఞను) ఇస్తారు. ఎప్పుడైతే అందరి అన్ని సంకల్పాలు ఒకే సంకల్పంలో ఇమిడిపోతాయో అప్పుడు ఈ కలియుగమనే పర్వతము పైకి లేస్తుంది. ఆ ఒక్క సెకండు సదాకాలపు సెకండుగా ఉంటుంది అంతేకాని ఒక్క సెకండు స్థితమై మళ్లీ కిందికి రావడం కాదు.

**ప్రశ్న** :- ప్రతి బ్రాహ్మణ పుత్రుని బాధ్యత ఏది ?

**జవాబు** :- పూర్తి సంఘటన అంతా ఏకరస స్థితిలో స్థితమయ్యేందుకు సహయోగిగా అవ్వడం - ఇది ప్రతి బ్రాహ్మణుల బాధ్యత. ఎలాగైతే అజ్ఞాని ఆత్మలకు జ్ఞాన ప్రకాశాన్ని ఇచ్చేందుకు సదా శుభ భావన

మరియు కళ్యణ భావన ఉంచుతూ ప్రయత్నిస్తూ ఉంటారో, అలా మీ ఈ దైవీ సంఘటనను కూడా ఏకరస స్థితిలో స్థితం చేసేందుకు మరియు సంఘటనా శక్తిని పెంచేందుకు పరస్పరంలో భిన్న-భిన్న రూపాలలో ప్రయత్నించండి. దీని కొరకు ప్లాన్లు తయారుచేయండి. నా వరకు నేను బాగున్నాను అని అందులోనే సంతోషపడరాదు.

**ప్రశ్న:-** పరమాత్మ జ్ఞానంలోని విశేషత ఏది ?

**జవాబు:-** సంఘటనా శక్తియే పరమాత్మ జ్ఞానంలోని విశేషత. ఈ బ్రాహ్మణుల సంఘటనా విశేషతయే దేవతా రూపంలో ప్రాక్టికల్‌గా ఒకే ధర్మము, ఒకే రాజ్యము, ఒకే మతము రూపంలో నడుస్తుంది.

**ప్రశ్న:-** ఏ ఒక్క విషయంలోని సంపూర్ణ పరివర్తన సంపూర్ణతను సమీపంగా తీసుకొస్తుంది ?

**జవాబు :-** ప్రతి ఒక్కరిలో ఏదైతే దేహాభిమానమనే మూల సంస్కారముందో, దానిని మీరు నేచర్ (స్వభావము) అని అంటారో, ఆ సంస్కారము అంశ మాత్రము కూడా ఉండరాదు. మీలో ఉన్న ఈ సంస్కారాలను పరివర్తన చేసుకొని బాప్‌దాదా సంస్కారాలను ధారణ చేయడం - ఇదే అంతిమ పురుషార్థము.

**ప్రశ్న:-** బాప్‌దాదా ప్రత్యక్షత దేని ఆధారం పై జరుగుతుంది ?

**జవాబు :-** ఎప్పుడైతే ఒక్కొక్కరిలో బాప్‌దాదా సంస్కారాలు కనిపిస్తాయో అప్పుడు. బాప్‌దాదా సంస్కారాలను కాపీ చేసి వారి సమానంగా అయితే సమయము, శక్తులు రక్షింపబడ్తాయి అంతేకాక పూర్తి విశ్వంలో బాప్‌దాదాను సహజంగా ప్రత్యక్షం చేయగలరు. భక్తిమార్గంలో అయితే కేవలం - ఎక్కడ చూస్తే అక్కడ నీవే నీవు అనే మహిమ చేస్తారు కానీ ఇక్కడ ప్రాక్టికల్‌గా ఎక్కడ చూసినా, ఎవరిని చూసినా అక్కడ బాప్‌దాదా సంస్కారాలే కనిపించాలి.

## వరదానము :- " ఆవేశం యొక్క అంశాన్ని కూడా త్యాగం చేసే స్వమానధారి పుణ్య ఆత్మా భవ "

స్వమానధారి పిల్లలు అందరికి గౌరవాన్ని ఇచ్చే దాతలుగా ఉంటారు. దాతలు అనగా దయాహృదయులు. వారిలో ఎప్పుడూ ఏ ఆత్మ పట్ల సంకల్ప మాత్రంలో కూడా ఆవేశము ఉండదు. వీరు ఇలా ఎందుకున్నారు? ఇలా చెయ్యరాదు కదా, ఇలా అవ్వరాదు కదా, జ్ఞానం ఇలా ఏమైనా చెప్తుందా... ఇది కూడా సూక్ష్మమైన ఆవేశము యొక్క అంశము. కాని స్వమానధారి పుణ్యాత్ములు క్రిందపడిన వారిని పైకి లేపుతారు, సహయోగులుగా చేస్తారు. వారు ఎప్పుడూ – " వీరు వారి కర్మల ఫలాన్ని అనుభవిస్తున్నారు, చేస్తే తప్పకుండా అనుభవించాల్సిందే... వీరు కింద పడాల్సిందే...." అనే సంకల్పము కూడా చేయరు. ఇలాంటి సంకల్పాలు పిల్లలైన మీకు రాజాలవు.

## స్లోగన్ :– " సంతుష్టత మరియు ప్రసన్నత యొక్క విశేషతయే ఎగిరేకళను అనుభవం చేయిస్తుంది."

**కనీసం 7 ప్రశ్నలకు కరెక్టుగా జవాబులుంటే పాస్ మార్కులు. అనగా 70% కావాలి**

1) ప్రపంచంలోని వారు దేని వెనుక పరుగులు పెడ్తున్నారు ? ( ) అ) ధనము ఆ) పేరు ప్రతిష్ఠలు ఇ) సుఖ–శాంతులు

2) సమస్యలు మీ కొరకు ఎలాంటివి ? ( ) అ) ఆటబొమ్మలు ఆ) పాఠం నేర్పించే శిక్షకులు ఇ) శక్తిశాలిగా చేసేవి

3) సంఘటనా శక్తి అంటే ఏమిటి ? ..............................................................................

4) ...................... ద్వారా ఆత్మనైన నా అనాది ఆది స్వరూపమే పవిత్రమైనది అని తెలుసుకున్నారు.

5) మీరు ఈ పాత ప్రపంచానికి ...................... గా కాదు, దు:ఖము లేని పురానికి .................... గా అయ్యారు.

6) ఎక్కడైతే పవిత్రత, సుఖ శాంతుల శక్తి ఉంటుందో అక్కడ స్వప్నంలో కూడా ..........., ............ అలలు రాజాలవు.

7) బాప్‌దాదా ఆస్ట్రేలియా వారి ఏ విశేషతను వర్ణన చేస్తారు ?

జవాబు –

8) చాలాకాలపు .......................... స్థితిని తప్పకుండా అనుభవం చేయాలనే లక్ష్యాన్ని ఉంచుకోండి.

9) చాలాకాలపు నిర్విఘ్న ఆత్మలు ............................. రూపంలో పూజింపబడ్తారు.

10) జతపరచుము –

| | | |
|---|---|---|
| అ) మహారథులకు సమస్య | 1 ) సదా సంతోషంగా ఉంటారు | ( ) |
| ఆ) సాంగత్య దోష స్వరూపము | 2) సఫలతకు ఆధారము | ( ) |
| ఇ) పవిత్రత | 3) బేగమ్‌పూర్ | ( ) |
| ఈ) మీ వాస్తవిక స్వరూపము | 4) నిర్మలా డాక్టరు | ( ) |
| ఎ) పవిత్ర ఆత్మల గుర్తు | 5) దయాహృదయులు | ( ) |
| ఏ) బ్రాహ్మణ పరివారము | 6) పవిత్రమైనది | ( ) |
| ఐ) పవిత్రతకు గుర్తు | 7) సుఖ–శాంతులకు తల్లి | ( ) |
| ఒ) దాతలు అనగా | 8) చీమ వంటిది | ( ) |
| ఓ) ఆస్ట్రేలియాకు నిమిత్తమైన వారు | 9) ప్రకాశ కిరీటము | ( ) |
| ఔ) త్యాగము, తపస్సు | 10) అపవిత్రమైనది | ( ) |